News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :252 | ఖమ్మం | ఆదివారం, అక్టోబర్ 27, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 2035 నాటికి మనకూ ఓ స్పేస్ స్టేషన్

- ఇప్పటికే అగ్రరాజ్యాలకు సొంతం అంతరిక్ష కేంద్రాలు
- సొంత అంతరిక్ష కేంద్రం కోసం ఇస్రో, బయోటెక్నాలజీ విభాగం మధ్య ఒప్పందం
- 2028 నాటికి తొలి మాడ్యూల్ పూర్తి



ఐఎస్ఎస్... ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్... దీంట్లో అమెరికా, రష్యా, ఐరోపా అంతరిక్ష సంస్థ, జపాన్, కెనడా అంతరిక్ష సంస్థలు భాగస్వాములుగా ఉన్నాయి. ఇక,

వివరాలు 2లో..



# ఏక్ పోలీస్!

## రాష్ట్రంలో రాజుకున్న నిప్పు

- మొన్న భార్యలు, నిన్న ఏకంగా పోలీసులు
- వరంగల్ జిల్లా మామునూరులో రోడ్డెక్కిన ఖాకీలు
- నల్లగొండ జిల్లా అన్నెపర్తిలోనూ పోలీసుల ఆందోళన
- ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో ఫ్యామిలీల ధర్నా
- ఆందోళనలతో మిన్నంటుతున్న బెటాలియన్లు
- వరుస నిరసనలతో పోలీసుశాఖ ఉక్కిరి బిక్కిరి



రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలంటూ నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ధన,మాన, ప్రాణాలు రక్షించాల్సిన పోలీసులే ఏకంగా రోడ్డెక్కుతున్నారు. వరంగల్ జిల్లా మమూనూరు క్యాంపులో మొదలైన ఆందోళన సెక్రటేరియట్ చేరింది. క్రమంగా రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లకు పాకుతోంది. అయితే ఇవాళ మామునూరు బెటాలియన్ ఆవరణలో ఏకంగా యూనిఫాం ధరించిన పోలీసులే నిరసనకు దిగారు. టీజీఎస్పీ వద్దు ఏక్ పోలీస్ ముద్దు, టీజీఎస్పీకో హఠావో.. ఏక్ పోలీస్ బనావో అంటూ నినాదాలు చేశారు. అటు నల్లగొండ జిల్లా అన్నెపర్తి బెటాలియన్‌లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంపై కానిస్టేబుళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.నల్లగొండ రూరల్ ఎస్సై సైదాబాబును సస్పెండ్ చేయాలని నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ కుటుంబ సభ్యుల మీద అసభ్యకరంగా నోటికి వచ్చినట్టు మాట్లాడారని ఆరోపించారు.

వివరాలు 2లో..

# దీపావళి కానుకగా.. ఇందిరమ్మ ఇళ్లు

- ఒక్కో నియోజకవర్గంలో 3,500 గృహాల నిర్మాణం
- నవంబరు 30 లోగా రాష్ట్రంలో కులగణన
- మెట్రో రెండో దశకు ఆమోదం
- ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ
- ఉద్యోగుల మెడికల్, స్పౌజ్, పరస్పర బదిలీలకు పచ్చజెండా
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు



దీపావళి పర్వదిన కానుకగా ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీపావళి రోజు అమావాస్య కాబట్టి.. ఆ తర్వాత మంచిరోజు చూసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ గృహాలను నిర్మించనున్నట్లు తెలిపారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి బహు పేదలను పారదర్శకంగా ఎంపిక చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివారం దాదాపు నాలుగు

వివరాలు 2లో..

## ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తా... నాకు దొరికితే బట్టలూడదీసి కొడతా



- తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై ట్రోలింగ్ చేస్తున్నారని ఆగ్రహం
- నాయకుల ప్రసంగాలను ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారైందని ఆగ్రహం

వివరాలు 2లో..

# ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

- ఏఐ వినియోగంతో శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి
- ప్రతి వంద రోజులకు లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేస్తున్నాం
- పీ-4 విధానాలతో పేదరిక నిర్మూలనకు కృషి
- శాన్‌ఫ్రాన్సిస్కో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్



ఏపీలో మాన్యుఫాక్చరింగ్, పునరుత్పాదక ఇంధనం, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రోకెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలున్నాయని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో

వివరాలు 2లో..

# అనంతలో ఘోరా ప్రమాదం అక్కడికక్కడే ఆరుగురు మృతి

అనంతపురం : అనంతపురం జిల్లా శింగనమల మండలం పరిధిలోని నాయనపల్లి క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం మధ్యాహ్నం మండలంలోని నాయనపల్లి క్రాస్ రోడ్డు వద్ద అనంతపురం-కడప హైవేపై కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులోని ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.అతి వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. యాక్సిడెంట్ జరగడంతో అనంతపురం-కడప హైవేపై భారీగా

వివరాలు 2లో..



## ఏపీ డీజీపీ కుమార్తె పెళ్లికి హాజరైన సీఎం చంద్రబాబు



- ఏపీ, తెలంగాణల్లో వివాహాలకు చంద్రబాబు హాజరు
- విజయవాడలో ఏబీఎన్ ఏపీ బ్యూరో చీఫ్ రామారావు కుమారుడి వివాహం
- హైదరాబాదులో ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె సోనాక్షి పెళ్లి వధూవరులకు ఆశీస్సులు అందించిన ఏపీ సీఎం

వివరాలు 2లో..

## బుడమేరు వరదలకు కారణం కొల్లేరు ఆక్రమణలే

- గత నెలలో విజయవాడలో భారీ వరదలు
- గతంలో కొల్లేరు ఆక్రమణలపై తాము పోరాడామన్న నారాయణ
- అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కొల్లేరు ఆక్రమణలపై ఫిర్యాదు
- ఆయన ఆదేశాలతో నాటి సీఎం వైఎస్ చర్యలు తీసుకున్నారని వెల్లడి
- కొల్లేరులో చేపల చెరువుల్ని తక్షణమే ధ్వంసం చేయాలని డిమాండ్
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కు నారాయణ లేఖ



వివరాలు 2లో..

## కాళేశ్వరం విచారణలో హరీశ్‌ప్రస్తావన

- మూడు సార్లు ఆయన పేరు చెప్పిన సీఈ
- వ్యాప్కోస్ కు డీపీఆర్ ఇవ్వాలని హరీశ్ చెప్పారన్న సుధాకర్ రెడ్డి
- ప్రశ్నల వర్షం కురిపించిన కమిషన్

వివరాలు 2లో..



## హైదరాబాద్ అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారు



- అందుకే విషప్రచారం చేస్తున్నారని మండిపాటు
- మూసీ నిర్వాసితులకు మంచి జీవితం ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడి
- నిర్వాసితులకు టవర్లు నిర్మించి, అందుబాటులో ఉంచుతామన్న భట్టివిక్రమార్క

వివరాలు 2లో..



## మేడారం మినీ జాతర.. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి..

దేశంలోనే తెలంగాణలో జరిగే మేడారం జాతరకు విశేషమైన గుర్తింపు ఉంది. మేడారం మినీ జాతర తేదీలను సమ్మక్క సారలమ్మ పూజారులు ప్రకటించారు. 2025 ఫిబ్రవరి 12 తేదీ నుంచి 15 వరకు పూజారులు మినీ జాతరను నిర్వహించనున్నారు. మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెలపైకి తీసుకరారు. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నారు. కాగా ప్రతి రెండేళ్లకోసారి

వివరాలు 2లో..

# 2035 నాటికి మనకూ ఓ స్పేస్ స్టేషన్

- మొదటి పేజీ తరువాయి

టియాంగాంగ్ పేరిట చైనాకు కూడా సొంత అంతరిక్ష కేంద్రం ఉంది. అంతరిక్ష రంగంలో ఎవరికీ సాధ్యం కాని కొన్ని ఘనతలు సాధించిన భారత్ కూడా స్పేస్ స్టేషన్ రేసులోకి దిగింది. 2035 నాటికి భారత్ కూడా సొంత స్పేస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. ఇవాళ ఇస్రో, కేంద్ర బయోటెక్నాలజీ విభాగం మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దేశంలో శాస్త్రీయ ఆవిష్కరణల రంగంలో నూతన శకానికి ఈ ఒప్పందం నాంది కానుంది.
సొంత స్పేస్ స్టేషన్ భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్) ఏర్పాటు కూడా ఈ ఒప్పందంలో భాగంగా ఉంది. అంతేకాదు, బయోఈ3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్ మెంట్ అండ్ ఎంప్లాయ్ మెంట్) పాలసీ సాకారం చేయడం కూడా ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి.
సూక్ష్మ గురుత్వాకర్షణ శక్తి పరిశోధన, స్పేస్ బయోటెక్నాలజీ, స్పేస్ బయోమాన్యుఫ్యాక్చరింగ్, బయోఆస్ట్రోనాటిక్స్, స్పేస్ బయాలజీ రంగాల్లో ఇస్రో, బయోటెక్నాలజీ విభాగం మధ్య పరస్పర సహకారానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది.
కాగా, భారతీయ అంతరిక్ష కేంద్రం (బీఏఎస్)లో తొలి మాడ్యూల్ ను 2028 నాటికి పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం కూడా లభించింది. 2035 నాటికి పూర్తి స్థాయిలో బీఏఎస్ కార్యకలాపాలు కొనసాగిస్తుంది. ఇక 2040 నాటికి చంద్రుడిపై మానవ సహిత యాత్రకు భారత్ ప్రణాళికలు సిద్ధం చేసింది.

# దీపావళి కానుకగా.. ఇందిరమ్మ ఇళ్లు

- మొదటి పేజీ తరువాయి

గంటలకు పైగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 31లోగా దీపావళి పండగకు ముందే.. తాను చెప్పిన బాంబు పేలుతుందని పొంగులేటి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భూముల కేటాయింపుపై వస్తున్న ప్రచారంపై స్పందిస్తూ.. ఎవరికీ ఏ రకమైన భూములూ కేటాయించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. మంత్రులు తెలియజేసిన వివరాలివీ...

2020 నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాలు సంతోషంగా స్వీకరించాలి. ఆర్థిక పరిస్థితి కుదుటపడగానే అన్నీ క్లియర్ చేస్తాం. 317 జీవో, 46 జీవోలపై సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులకు సంబంధించిన మెడికల్, స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. స్థానికత అంశం రాష్ట్రపతి పరిధిలో ఉన్నందున న్యాయసలహా తీసుకొని అసెంబ్లీలో చర్చించి ముందుకు వెళ్లాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

నవంబరు 30 వరకూ రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి చేయాలి. నవంబరు 4 నుంచి 19 వరకూ రాష్ట్రమంతటా ఇంటింటి సర్వే చేపట్టాలి. దాదాపు 80వేల ఎన్యూమరేటర్లను సర్వే విధులకు డిప్యూట్ చేస్తారు. వారికి త్వరలో శిక్షణ ఇస్తారు. సోమవారం నుంచి జిల్లా కలెక్టర్ల సమావేశంతో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఒక్కో ఎన్యూమరేటర్ నిర్ణీత గడువు లోగా 150 ఇళ్ల నుంచి వివరాలు సేకరిస్తారు. దీనికి సంబంధించిన విధి విధానాలను, ప్రశ్నావళిని క్యాబినెట్ ఆమోదించింది. సమగ్ర సమాచారాన్ని సేకరించబోతున్నాం. ఆ వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతాం. అందరూ స్పందించాలి. ఈ ప్రక్రియకు సంబంధిత సంఘాలన్నీ సహకరించాలి. ధాన్యం సేకరణకు సుమారు 6వేలకు పైగా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే కొన్ని ఏర్పాటయ్యాయి. మరికొన్నింటిని త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం. గత ప్రభుత్వంలో రైస్‌మిల్లర్ల దగ్గర రూ.20 వేల కోట్ల ధాన్యం మిగిలిపోయింది. దీనిపై క్యాబినెట్ విస్తృతంగా చర్చించింది. ఇతర రాష్ట్రాల్లో దీనిపై ఏవిధమైన నిర్ణయాలు తీసుకున్నారో పరిశీలించిన తర్వాత.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ

రాష్ట్రానికి మంచి జరిగేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటికీ డిఫాల్టర్లుగా ఉన్నవారిని మొత్తంగా తొలగించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించేటప్పుడు వారి స్థాయిలను బట్టి బ్యాంక్ గ్యారెంటీలు తీసుకొంటుంది. హైదరాబాద్‌లో మెట్రో రైలు రెండో దశ విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నాగోల్- శంషాబాద్, రాయదుర్గం- కోకాపేట్, ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్బీనగర్-హయత్‌నగర్.. మొత్తం 76.4 కి.మీ. విస్తరణ చేపట్టాలని నిర్ణయించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాజెక్టు చేపట్టాలని తీర్మానించింది. మొత్తం రూ.24,269 కోట్లతో ఈ ప్రతిపాదనలను రూపొందించారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపిస్తారు.

రాష్ట్రంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల్లో 16-17 వేల కి.మీ. రహదారులను నిర్మాణం చేయాల్సి ఉంది. వీటి అభివృద్ధికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు.. మండల కేంద్రం నుంచి జిల్లాలకు డబుల్ రోడ్డు.. జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్‌కు ఫోర్ లేన్ రోడ్డు ఉండేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. అందుకు అనుగుణంగా ఇప్పుడు ఉన్న రోడ్లను అభివృద్ధి చేయడం.. కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించడం వంటి ప్రక్రియలను మొదలుపెట్టాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్న రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ.25వేల నుంచి రూ.28వేల కోట్లు అవసరమని అంచనా వేసింది. సమగ్ర అంచనాలతో పాటు.. ఏ విధానంలో రోడ్ల నిర్మాణం చేపట్టాలనే నివేదికలను తయారుచేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించింది. వీటిని పీపీపీ మోడ్‌లో ప్రతి పాత జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని.. రాబోయే నాలుగు సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ సిద్ధం చేస్తారు. అన్ని శాఖల ఇంజినీరింగ్ ముఖ్యఅధికారులతో కమిటీ ఏర్పాటు చేసి.. వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను పరిశీలించి, ఇక్కడ అమలు చేస్తారు. ఈ డీపీఆర్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణానికి గోషామహల్‌లో స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పోలీస్ శాఖ పరిధిలో ఉన్న స్థలాన్ని వైద్య ఆరోగ్యశాఖకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపింది. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి 211 ఎకరాల కేటాయింపునకు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గచ్చిబౌలి స్టేడియాన్ని ఈ యూనివర్సిటీకి వినియోగించాలని నిర్ణయం తీసుకుంది.

స్కిల్స్ యూనివర్సిటీకి అనుబంధంగా మధిర, వికారాబాద్, హుజూర్‌నగర్ ఐటీఐలను కొత్తగా మంజూరు చేసింది. కొత్త కోర్టులకు, రెండు కాలేజీలకు అవసరమైన సిబ్బంది మంజూరుకు ఆమోదం తెలిపింది.

రిజర్వాయర్లలో పూడిక పేరుకుపోయిన కారణంగా.. నీటి నిల్వ స్థాయి తగ్గిపోతోంది. పైలట్ ప్రాజెక్టు కింద.. కడెం ప్రాజెక్టులో పూడిక తొలగించాలని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భవిష్యత్‌లో మీడియం, మేజర్ ప్రాజెక్టుల్లోనూ ఈ ప్రక్రియను చేపడతారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా 142 పోస్టులను మంజూరు చేస్తూ మంత్రివర్గం ఆమోదించినట్లుగా తెలిసింది.

**అధికారులను పంపించి..**

అధికారులను పంపించిన తర్వాత మంత్రివర్గం మరికొంత సమయం చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, హైడ్రా, మూసీ పునరుజ్జీవంపై ఏర్పడిన పరిస్థితులు, రకరకాల విచారణలపై చర్చించినట్లు సమాచారం.

## కాళేశ్వరం విచారణలో హరీశ్‌ప్రస్తావన

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ విచారణ ఇవాళ కూడా కొనసాగింది. ఈ సందర్భంగా అప్పటి ఇరిగేషన్ మంత్రి పేరు ప్రస్తావనకు రావడం గమనార్హం. నిన్నటి వరకు కేసీఆర్ పేరు మాత్రమే విచారణ సందర్భంగా పలువురు ఇంజినీర్లు ప్రస్తావించారు. అయితే ఇవాళ సీఈ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. తనిఖీలు లేకుండానే మేడిగడ్డ బ్యారేజీకి సబ్ స్టాన్షియల్ పత్రం ఇచ్చినట్లు సుధాకర్ రెడ్డి అంగీకరించారు. డీపీఆర్ ప్రకారం కాఫర్ డ్యామ్ కు డబ్బులు ఇచ్చినట్లు తెలిపారు. మేడిగడ్డ డిజైన్ ఖరారు సమయంలో ఎల్ అండ్ టీని సంప్రదించినట్లు వివరించారు. ఈ విచారణ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు పేరు మూడు సార్లు ప్రస్తావనకు వచ్చింది. అప్పటి ఇరిగేషన్ మంత్రి ఎవరని కమిషన్ ప్రశ్నించగా.. హరీశ్ రావు అంటూ సుధాకర్ సమాధానం ఇచ్చారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా ఉన్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు టెండర్ల ప్రాసెస్ జరిగిందా..? అని అడగ్గా.. అప్పుడు ప్రాసెస్ జరగలేదని ఈసీ సుధాకర్ రెడ్డి బదులిచ్చారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో ఫీల్డ్ లో జరిగిన టెస్టుల రికార్డులను వ్యాప్కాస్ సంస్థకు నామినేషన్ పద్ధతిపై ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఫైనల్ బిల్లులు ఎందుకు ఆలస్యమయ్యాయని కమిషన్ ప్రశ్నించింది. అన్నారం, సుందిళ్ల ఫైనల్ బిల్లులను నిర్మాణ సంస్థలు ఇచ్చాయని మేడిగడ్డ బ్యారేజీ ఫైనల్ బిల్లులు ఇంకా సబ్మిట్ చేయలేదని చెప్పారు. ఆ తర్వాత కాఫర్ డ్యామ్ ఎత్తు పెంపులో భాగంగా మంత్రి, ఈఎన్‌సీ సైట్‌ను పరిశీలించి రివైజ్డ్ చెల్లింపులకు ఆదేశించారని సీఈ సమాధానం ఇచ్చారు. పనులు పరిశీలించకుండా ఎవరో వచ్చి చెబితే సబ్‌స్టాన్షియల్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించింది. పనులు పూర్తై యూజ్ చేసుకునే వీలుంటే ఇవ్వొచ్చని అందుకే ఇచ్చామని వివరించారు. కనీసం చెక్ చేయకుండా సర్టిఫికేట్ జారీ చేస్తే ఎలా..? అని కమిషన్ ప్రశ్నించింది.

## బుడమేరు వరదలకు కారణం కొల్లేరు ఆక్రమణలే

:గత నెలలో బుడమేరు పొంగి... విజయవాడలో సంభవించిన వరదలకు కారణం కొల్లేరు ఆక్రమణలేనని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు సంబంధిత పలు విషయాలను ఆయన గుర్తు చేశారు. గతంలో కొల్లేరు ఆక్రమణలపై తాము పోరాడినట్లు తెలిపారు. అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఫిర్యాదు చేయడంతో నాటి ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్ఆర్ చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొల్లేరు సరస్సు ఆక్రమణలపై నాటి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ లవ్ అగర్వాల్‌ను ఫిష్ మాఫియా టార్గెట్ చేయడంతో ఆయనకు హాని జరగకుండా తామే అండగా నిలిచామన్నారు.
ప్రస్తుతం కొల్లేరు చుట్టూ ఆక్రమణలు భారీగా పెరిగిపోయాయన్నారు. చివరికి కొల్లేరు తడి భూములు, పక్షుల అభయారణ్యం కూడా అక్రమార్కులు ఆక్రమించడం బాధ కలిగిస్తుందన్నారు. కొల్లేరులో చేపల చెరువుల్ని తక్షణమే ధ్వంసం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 100 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన కొల్లేరు సరస్సు ఇప్పుడు 20-25 ఎకరాలు మాత్రమే మిగిలిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కొల్లేరు సరస్సును కాపాడే మంచి అవకాశం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు పరిరక్షణపై సుప్రీంకోర్టు కూడా ధిక్కరణ నోటీసులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కొల్లేరు ఆక్రమణలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు నారాయణ లేఖ రాశారు.

## ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు

- మొదటి పేజీ తరువాయి

మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఏపీలో పెట్టుబడులకు గల అనుకూలతలు, ప్రభుత్వం అమలుచేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించనున్నారు. మొదటి రోజు ఆయన శాన్‌ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. వారితో మాట్లాడుతూ.. "పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు విజనరీ సీఎం చంద్రబాబు పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారు. ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రతి వంద రోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నారు. భారత్‌లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో యువ నాయకత్వం చురుగ్గా పనిచేస్తోంది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అందించడానికి చర్యలు చేపట్టాం. దీంతో యువతకు ఉపాధి లభిస్తుంది. కొత్త ఆవిష్కరణ కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాల్లో మార్పులు చేస్తున్నాం. వై2కే బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందింది. ఏఐ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఏపీ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోంది" అని వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రవీణ్ అక్కిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్ విడియా వైస్ ప్రెసిడెంట్ రామ అక్కిరాజు, విప్రో ప్రెసిడెంట్ నాగేంద్ర బండారు, న్యూటానిక్స్ ప్రెసిడెంట్ రాజీవ్‌స్వామి, దేవ్ రేవ్ సీఈఓ ధీరజ్‌పాండే, గ్లీన్ సంస్థ సీఈఓ అరవింద్ జైన్, నెక్సస్ వెంచర్స్ ఎండీ జిష్ణు భట్టాచార్య, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవిచంద్ర, సేల్స్‌ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ రమేష్ రాగినేని, స్వాన్ సీఈఓ అర్చ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**సరైన ప్రతిపాదనలతో వస్తే వెంటనే అనుమతులు**

సరైన ప్రతిపాదనలతో వస్తే రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు వెనువెంటనే అనుమతులు, ప్రోత్సాహకాలు అందజేస్తామని శాన్‌ఫ్రాన్సిస్కోలోని పలువురు పారిశ్రామికవేత్తలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. శాన్‌జోస్ మేయర్ మట్‌మహన్, మిల్పిటాస్ మేయర్ కార్మన్ మోంటనోలతో కలిసి బోస్టన్ మోటార్స్ రూపొందించిన ఇంటెలిజెంట్ ఎలక్ట్రికల్ లైట్ యుటిలిటీ వెహికల్ డ్రైవర్‌లెస్ క్యాబిన్ ట్రక్‌ను లోకేశ్ ప్రారంభించారు. ఏపీలో పురుడు పోసుకున్న బోస్టన్ మోటార్స్ అంతర్జాతీయ స్థాయికి వెళ్లడంపై హర్షం వ్యక్తం చేశారు. సంస్థ కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలతో లోకేశ్ సమావేశమయ్యారు.

**శాన్‌ఫ్రాన్సిస్కోలో మంత్రి లోకేశ్‌కు ఘన స్వాగతం**

అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో తెలుగు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, తెదేపా ఎన్నారై విభాగం నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఏపీలో ఎన్డీఏ కూటమి విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేశ్ అమెరికా వెళ్లారు. నవంబరు ఒకటి వరకు అక్కడ పర్యటిస్తారు. ఈనెల 29న లాస్‌వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సీనర్జీ తొమ్మిదో సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్నారై తెదేపా యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై తెదేపా మీడియా కోఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని, ఐటీ సర్వ్ ప్రతినిధులు సురేష్ మానుకొండ, సతీష్ మండవ, వినోద్ ఉప్పు, స్థానిక తెదేపా నేతలు శశి దొప్పలపూడి, శ్రీకాంత్ దొడ్డపనేని, తెదేపా జోనల్ ఇన్‌ఛార్జి రవి మందలపు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.

## ఏపీ డీజీపీ కుమార్తె పెళ్లికి హాజరైన సీఎం చంద్రబాబు

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ ఏపీ, తెలంగాణల్లో వివాహాలకు హాజరయ్యారు. విజయవాడలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ రామారావు కుమారుడి పెళ్లికి విచ్చేశారు. ఇక, ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె గాయత్రి సోనాక్షి వివాహం హైదరాబాద్ లో జరగ్గా... ఈ పరిణయ మహోత్సవానికి కూడా చంద్రబాబు హాజరయ్యారు. నూతన వధూవరులు గాయత్రి సోనాక్షి, రుత్విక్ సాయికి ఆశీస్సులు అందించారు. హ్యాపీ మ్యారీడ్ లైఫ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్ అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారు

హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొంతమంది తట్టుకోలేకపోతున్నారని, అందుకే విషప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాలనే కృతనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందన్నారు.నిర్వాసితులకు అద్భుతమైన టవర్స్ నిర్మించి అందులో ఉంచుతామని, వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామన్నారు. బాధిత డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపారు.

**ప్రాపర్టీ షోను సందర్శించిన భట్టివిక్రమార్క**

నరెడ్కో నిర్వహిస్తున్న ప్రాపర్టీ షోను భట్టివిక్రమార్క సందర్శించారు. రియాల్టీ వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బ్యాంకర్లతో చర్చించి రుణం అందేలా చూస్తామన్నారు. హైడ్రాపై ప్రతిపక్షాలు అనవసరంగా దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పార్కులు, చెరువులు, గుట్టలను రక్షించేందుకే హైడ్రా అని స్పష్టం చేశారు.

## మేడారం మినీ జాతర.. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి..

- మొదటి పేజీ తరువాయి

మేడారం మహాజాతర జరుగుతుంది.మినీ మేడారం జాతరకు కూడా భక్తులు భారీగా వస్తుంటారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడుతుంటాయి. మండమెలిగే పండుగ సందర్భంగా మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు భారీగా తరలివస్తారు. తల్లులను చూసి పులకించిపోతారు. గద్దెల ముందు పొర్లు దండాలు పెడతారు. సారె చీరలు, బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. గొర్రె, మేకపోతులు, కోడిపుంజులను బలిచ్చి, విందు చేసుకుంటారు. మన రాష్ట్రం నుంచే కాక ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తారు.పెద్ద జాతరకు వెళ్లొచ్చిన భక్తులు, మినీ మేడారం పేరుతో తిరిగి ఇళ్లల్లో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మేడారంలో మండమెలిగే పండుగ మొదలుకావడంతో ఊర్లలో తల్లులకు పూజలు నిర్వహిస్తుంటారు. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. బంధువులు, చుట్టుపక్కల వారిని పిలుచుకొని ఇంట్లోనే సమ్మక్క పండుగ చేసుకుంటారు.

## ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తా... నాకు దొరికితే బట్టలూడదీసి కొడతా

తాను అనని మాటలను అన్నట్లుగా ట్రోలింగ్ చేస్తే లీగల్ నోటీసులు ఇస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. తనను ఇష్టారీతిన ట్రోలింగ్ చేస్తున్న వారు తనకు దొరికితే బహిరంగంగానే బట్టలు ఊడదీసి కొడతానని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తనపై, సీఎంపై, ఇతర కాంగ్రెస్ నేతలపై చేస్తున్న ట్రోలింగ్ పట్ల ఆయన తీవ్రంగా స్పందించారు.ఇటీవల కొంతమంది సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రుల మీద కూడా సోషల్ మీడియా వేదికగా అవాకులు, చెవాకులు పేలుతున్నారని జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుల ప్రసంగాలను ఇష్టారీతిన ఎడిట్ చేసి ట్రోలింగ్ చేస్తున్నారని ఆరోపించారు. తాను ఓ మహిళా కలెక్టర్‌ను బూతులు తిట్టినట్లు సోషల్ మీడియాలో దారుణమైన పోస్టులు పెడుతున్నారన్నారు. కానీ తాను ఏ కలెక్టర్‌నూ దూషించలేదని జగ్గారెడ్డి వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో తమపై జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ఓ దండుపాళ్యం బ్యాచ్‌లా తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అనంతలో ఘోరా ప్రమాదం అక్కడికక్కడే ఆరుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వెంటనే రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు.. వాహనాల రద్దీని క్లియర్ చేశారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**మృతులందరూ ఆనంత ఇస్కాన్ వారే....**

అనంతపురం జిల్లా శింగనమల మండల నాయనపల్లి క్రాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన వారు అనంతపురం ఇస్కాన్ టెంపుల్ కు చెందిన వారుగా గుర్తించారు.తాడిపత్రిలో ఇస్కాన్ టెంపుల్ లో నగర సంకీర్తన కు వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు,మృతుల వివరాలు...సంతోష్, షణ్ముక్, వెంకన్న,శ్రీధర్, ప్రసన్న,వెంకీ లుగా గుర్తించారు,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆసుపత్రి కి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఏక్ పోలీస్.. రాష్ట్రంలో రాజుకున్న నిప్పు

- మొదటి పేజీ తరువాయి

తక్షణమే సైదా బాబుని సస్పెండ్ చేయాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అయితే బందోబస్తు విధుల్లో ఉన్న సైదాబాబు వద్దకు కానిస్టేబుళ్లు రావడంతో.. బెటాలియన్ అధికారులు అతడిని అక్కడిని నుంచి పంపించేశారు. ఏకంగా యూనిఫాంలో ఉన్న పోలీసులే ఆందోళనకు దిగడం హాట్ టాపిక్ గా మారింది. ఈ పరిణామం రాష్ట్ర పోలీసుశాఖను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. చాలా కాలంగా ఈ విధానం అమల్లోనే ఉన్నా.. ఇప్పుడే పోలీసులు ఎందుకు ఆందోళన చేస్తున్నారనే చర్చ మొదలైంది.

**ఏమిటీ ఏక్ పోలీస్**

రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసు బెటాలియన్లు 13 ఉన్నాయి. ఒక్కో బెటాలియన్ లో సగటున 1,500 మంది విధులు నిర్వర్తిస్తారు. ఇందులో 200 మంది జిల్లా కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తారు. మిగతా 1300 మంది బెటాలియన్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో రొటేషన్ గా మూడు నెలల పాటు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. వీళ్లు ఇలా అన్ని పోలీస్ స్టేషన్లకు రొటేట్ అవుతూ ఉంటారు. అంటే ఒక్కో కానిస్టేబుల్ ఏడాదిలో కనీసం మూడు పోలీసు స్టేషన్లకు తిరగాల్సి ఉంటుంది.
ఇలా తిరగడం వల్ల తమ భర్తలు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని కానిస్టేబుళ్ల భార్యలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఒక్క జిల్లాలో మూడు నుంచి ఐదేండ్ల పాటు పనిచేసేలా వెసులు బాటు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. మిగతా సివిల్ కానిస్టేబుళ్ల మాదిరిగానే తమకూ సెలవులు, బదిలీలు ఉండే విధానాన్ని తీసుకు రావాలని ఆ కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

**మళ్లీ రోడ్డెక్కిన పోలీసు కుటుంబాలు**

ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బెటాలియన్ల వద్ద ఇవాళ కూడా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ... వ బెటాలియన్ వద్ద కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు ఆందోళన చేశాయి. అటు మంచిర్యాల జిల్లా గుడిపేట్ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాలు జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జిపై ఆందోళనకు దిగాయి. బ్రిటీష్ కాలం నాటి మాన్యువల్ ఇప్పటికీ నడుస్తోందని, దానిని రద్దు చేయాలని, తమిళనాడు లాంటి సంస్కరణలు తీసుకు రావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి బాణసంచా షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26, భద్రాచలం అయ్యప్ప స్వామి టెంపుల్ వెనుక బాణసంచా దుకాణాలలో దీపావళి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వరి బాణసంచా షాపు 05 ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం ఎమ్మెల్యేని షాపు యజమానులు శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎండి నవాబ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, భీమవరపు వెంకటరెడ్డి, ఆకుల వెంకట్, రసమళ్ళ రాము, జమిర్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు...

## బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సిఐ సోలోమన్ రాజు



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామం మధిర శేరుబావీ దగ్గర నకిలీ బాబా వేషంలో వచ్చి వాకిటి మల్లారెడ్డి ఇంట్లో నగదు చోరీ జరిగిన సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటన నుద్దేశించి ప్రజలకు అవగాహన కోసం సిఐ సోలోమన్ రాజు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారు బాబా వేషం ధరించి మాయమాటలతో ప్రజలకు చెబుతూ మీ కుటుంబ సభ్యులకు దోషాలు ఉన్నాయని, మీరు నష్టపోతారని,మీకు కుటుంబం కష్టాలు తప్పవని కల్లబొల్లి మాటలతో ప్రజలను దొంగ బాబాలు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని సిఐ సూచించారు. ఎవరైనా గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానస్పదంగా కనిపించీనట్లైన వెంటనే 100 కి లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందిచాలనీ తెలిపారు.

## ఇగ్నైటెడ్ మైండ్స్ ఉపాధ్యాయ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం .



సి కె న్యూస్ అక్టోబర్ 26 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్ ఇగ్నైటెడ్ మైండ్స్ ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన 11 మంది ఉపాధ్యాయులకు ఆత్మీయ అభినందన సత్కార సమావేశం రావుల శ్రీధర్ అధ్యక్షతన సుబేదారిలోని అంకం నిలయంలో నిర్వహించారు .వెంకటేశ్వర్లు ,మోహన్ రావు, వీరరాఘవ సమన్వయకర్తలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థ సలహాదారు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మసాగర్ ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి మాట్లాడుతూ నాయకత్వం అంటే ఇతరులను ప్రేరేపించడం పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వారి అనుభవాలతో, వినూతన బోధనలతో విద్యార్థుల భవిష్యత్తును రూపొందించాలి అన్నారు .ఇదే కార్యక్రమంలో దసరా సెలవుల్లో తీర ప్రాంత కర్ణాటక రాష్ట్రానికి 8 రోజులపాటు విజ్ఞాన విహారయాత్రగా వెళ్లిన సంస్థ సభ్యులు ఆ యాత్ర అనుభవాలను పంచుకొని ఆత్మీయ సామూహిక బంతి భోజనాలతో ఆహ్లాదంగా గడిపారు .రచయిత్రి గాయని కిరణ్మయి పాటలు ఆహుతులను అలరించాయి . ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు , ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ,సంపత్ కుమార్ ,మహేశ్వర్ ,సందీప్ ,సదానందీశ్వర్, సరళ కుమారి, మాధవి ,సురేష్, శివ రతన్ సింగ్, కల్పన తదితరులు పాల్గొన్నారు .వెంకటేశ్వర్లు మోహన్ రావు, విజయలక్ష్మి ,అనుపమ ,జగన్మోహన్ ,కిరణ్ మై ,అరుణ ,స్వప్న ,సర్వర్ ,అష్రాఫ్ల సన్మానం పొందారు.

# పట్టణ అధ్యక్షులు డేగల శివ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 26,భద్రాచలం ఆదర్శ్ నగర్ కాలనిలో పట్టణ అధ్యక్షులు డేగల శివ అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసా హెబ్ అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ని తీసివేసి గోడకట్టి పూర్తిగా గోడను కట్టి లోపట ఏం జరుగుతుందో కనపడకుండా చేసే ప్రయత్నాన్ని సరి అయింది కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ తమ ఆరోగ్య దైవమని యూనివర్సల్ గాడుగా దేశ ప్రజలందరూ అంబేద్కర్ను పూజించే దేవుడుగా నిరంతరం అంబేద్కర్ ని దర్శించుకోవడానికి ఓపెన్ గా కనిపించే ఆ మహా నాయకుని చుట్టూ గోడ కట్టి కనపడకుండా చేసే ప్రయత్నం జిహెచ్ఎంసి వాళ్లు చేస్తున్న కుట్రను సరి అయింది కాదని గతంలో పంజాగుట్ట సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి తీరని ద్రోహం చేశారని ఆ నిర్మాణానికి ఎన్నో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఈ విగ్రహం చుట్టూ కూడా అదే పద్ధతిలో చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని యూనివర్సల్ గాడుగా ప్రపంచ దేవుడుగా పూజిస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ బంధించటం తనను కనిపించకుండా చేసే ప్రయత్నం కుట్ర జరుగుతుందని రాష్ట్రంలో ప్రజలందరి కీ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ప్రయత్నం ఉందని ఈ సరైన విధానం కాదని పోలీస్ సిపి వివరణతో గత రెండు రోజుల సమయం ఇచ్చి ఆ తదుపరితమ నిర్ణయం నచ్చకపోతే మీరు ఏ విధంగా కట్టుబడి కట్టాలో చెబితే ఆ ప్రకారంగా కట్టుబడి ఉంటామని బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు కూడా ఆరాధ్య దైవమేనని సిపి చెప్పడంతో ఉద్యమం రెండు రోజులపాటు వాయిదా వేయడం జరిగింది. ఇంతటి దారుణాలు రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసినటువంటి మోసం కారణంగా పంజాగుట్టలో విగ్రహాన్ని కోల్పోవడం జరిగిందని అదేవిధంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే ప్రయత్నం జరిగితే దానికి మూల్యం తప్పదని చెప్పండి మాల మహానాడు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.

# అన్ని రకాల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతుని ఆదుకోవాలి.

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీ భద్రాచలం డివిజన్ నాయకురాలు సిమిడి సుజాత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామంలో అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు సిమిడి సుజాత మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కి ప్రభుత్వం కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని పత్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతు బీమా రైతు బంధు రైతంగాని కి వ్యవసాయ పరికరాలు పూర్తి సబ్సిడీ కి ఇవ్వాలని తెగిపోయిన చెరువులు రిపేరు చేయాలని పూడిక తీయాలని తాలిపేరు ప్రాజెక్టు నీరు రైతులందరికీ అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజు వనిత వీణ లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ ను సన్మానించిన డాక్టర్ గోళ్ళభూపతి రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్ ),అక్టోబర్ 26,పెన్షనర్స్ భవనం నందు డాక్టర్ లయన్ గోళ్ళ భూపతి రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సౌత్ ఆఫ్రికా నందు జరిగిన ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథముడిగా నిలిచి 677.50 విభాగంలో ప్రథముడిగా నిలిచి బంగారు పధకం సాధించి మరియు జాతీయ పోటీలలో 15 పతకాలు సాధించి భద్రాచల ప్రాంతానికి మరియు సిటీ స్టైల్ జిమ్ కి పేరు తెచ్చిన మొడెం వంశీని ఘనంగా సన్మానించారు, అదేవిధంగా సిటీ స్టైల్ జిమ్ నిర్వాహకులు గొంగడి రామిరెడ్డి ని కూడా సన్మానించారు, ఈ కార్యక్రమంలో భాగంగా వంశీకి పలువురు అభిమానులు 5000/- రూపాయలు అందజేశారు, శనివారం జరిగిన



సన్మాన కార్యక్రమంలో జిమ్ ట్రెజరర్ వెంకటకృష్ణ మహంతి, అధ్యక్షులు భూషణ్ రావు, చిట్టే లలిత, పూసం రవి కుమారి, పామ రాజు తిరుమలరావు, కడాలి నాగరాజు, లకావత్ వెంకటేశ్వర్లు, హనుమంతరావు, శేఖర్ మాస్టర్, మణి కుమారి,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజిత వృత్తిదారుల సంఘం భద్రాచలం పట్టణ కమిటీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,భద్రాచలం రవాణా శాఖ కార్యాలయం నందు ఆర్టీవో గా బాధ్యతలు స్వీకరించిన సంఘం వెంకట పుల్లయ్య కి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం. భద్రాచల పట్టణ కమిటీ. గుడిపల్లి లక్ష్మీకాంత్ రాజమండ్రి వెంకటేశ్వరరావు గడ్డం సాంబశివరావు, వడ్లకుంట సూర్య నారాయణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలంలో పెరుగుతున్న రవాణా ట్రాఫిక్ దృష్ట్యా ప్రతి ఒక్కరూ కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించి సక్రమంగా వారి గమ్యస్థానాలు చేరాలని కోరుకుంటూ ఆ విధంగా నడిపించుటకు నిత్యం కృషి చేసే వ్యక్తుల్లో ఆర్టీవో వెంకట పుల్లయ్య ఒకరని తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ అటు ప్రజలకి ఇటు ఉద్యోగస్తులకి అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## సి సి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తాసిల్దార్ సత్యనారాయణ

క్రికెట్ స్పాన్సర్ గా పరంజ్యోతి. కో స్పాన్సర్ గా ఉస్సాముద్దీన్





అక్టోబర్ 26 (సీ కే న్యూస్) చేగుంట : చేగుంట పట్టణ కేంద్రంలో సి సి ఎల్ 3 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబించిన చేగుంట ఎమ్మార్వో సత్యనారాయణ, సి సి ఎల్ క్రికెట్ కు స్పాన్సర్ గా అయిత పరంజ్యోతి.ఈ క్రికెట్ టోర్నమెంట్ కు నాలుగు మండలు చేగుంట చిన్నశంకరంపేట్, నర్సింగ్, దౌల్తాబాద్, మండలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు, మొత్తం 10టీం పాల్గొన్నారు సి సి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ టీం కి 40వెల రూపాయలు, రన్నర్ టీం 30వెల రూపాయలు అందించనున్న అయిత పరంజ్యోతి , అని వారు తెలిపారు,

## ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ మొడెం వంశీని ఘనంగా సన్మానించిన పూసం రవికుమారి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,భద్రాచలం పెన్షనర్స్ భవనం నందు సౌత్ ఆఫ్రికా నందు జరిగిన ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రథముడిగా నిలిచి 677.50 విభాగంలో ప్రథముడిగా నిలిచి బంగారు పధకం సాధించి మరియు జాతీయ పోటీలలో 15 పతకాలు సాధించి భద్రాచల ప్రాంతానికి మరియు సిటీ స్టైల్ జిమ్ కి పేరు తెచ్చిన మొడెం వంశీని ఘనంగా సన్మానించారు, అదేవిధంగా సిటీ స్టైల్ జిమ్ నిర్వాహకులు గొంగడి రామిరెడ్డి ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడెం వంశీకి హూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి పూసం రవికుమారి ఘనంగా శాలువ తో సన్మానించి 1500/- రూపాయలు ఇచ్చి అభినందించారు.

శనివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో జిమ్ ట్రెజరర్ వెంకటకృష్ణ మహంతి, అధ్యక్షులు భూషణ్ రావు, చిట్టే లలిత, పామ రాజు తిరుమలరావు, కడాలి నాగరాజు, లకావత్ వెంకటేశ్వర్లు, హనుమంతరావు, శేఖర్ మాస్టర్, మణి కుమారి,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,చర్ల మండలం రైతు వేదిక దగ్గర సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

మండలంలో అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందిన 8 కుటుంబల కు సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కుల వచ్చాయి అట్టి చెక్కులను సంబంధింతుల కు రైతు వేదిక దగ్గర ఇచ్చారు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెంను తీర్చిదిద్దుతా.

- ప్రతి వార్డులో 'పక్కా'గా రోడ్ల నిర్మాణం పూర్తిచేస్తాం.
- నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదు.
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- రూ.1.90కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.
- 26వ వార్డులో రూ.50లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలులు ప్రారంభించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,,**
అతిత్వరలోనే సమస్యలు లేని పట్టణంగా కొత్తగూడెం ను తీర్చిదిద్దుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 14, 28, 29, 26వార్డుల్లో రూ.1.90లక్షల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి డ్రైన్ల నిర్మాణాలకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు, 26వ వార్డు పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తిచేసుకున్న కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో పక్కా రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పక్కాగా పూర్తి చేస్తామని, ఇప్పటికే చాలా వార్డులో ఆంతర్గత రోడ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన రోడ్లు, బస్తి ప్రధాన రహదారులకు ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. ప్రతి వార్డులో కమ్యూనిటీ హాల్, ఓపెన్ జిమ్ములు ఏర్పాటుకు కృషి జరిగుతోంది తెలిపారు. తాజాగా కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాలను కలుపుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ 'కుడ' ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో జారీ అయిందని, 'కుడ' ఏర్పాటుతో ఈ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిస్కారానికి రూ.450కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కే సీతామహా లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డి.ఈ రవి, పబ్లిక్ హెల్త్ డి ఈ శ్రీనివాస్, ఏ.ఈ నవ్య జ్యోతి, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, బండి నరసింహా, బోయిన విజయ్ కుమార్, సత్య నారాయణ చారి, వేణు, ఆమని, లక్ష్మణ్, నాయకులు దుర్గరాసి వెంకన్న, రమణమూర్తి, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధనలక్ష్మి, వార్డు ప్రజలు, రాజక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు

# అల్ ఇండియా పంచాయత్ పరిషత్ దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ గా విజయ్ వర్మ పాకలపాటి.

- జాతీయ గ్రామీణ స్థితిగతుల అధ్యయన కమిటీ చైర్మన్ గా బాధ్యతలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,**
మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ అపెక్స్ బాడీగా మహాత్మా గాంధీ గ్రామస్వరాజ్య సాధన దిశగా అడుగులు వేస్తున్న అఖిల భారత పంచాయత్ పరిషత్ జాతీయ గ్రామీణ స్థితిగతులపై అధ్యయనం చేసేందు కై ఓ కమిటీని ఏర్పాటు చేసింది. దేశ వ్యాప్తంగా మారుమూల గ్రామాలలో నేడు నెలకొని వున్న స్థితిగతులను అధ్యయనం చేసి ఆ నివేదికను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందచేయనుంది. ఈ కమిటీకి తెలుగు రాష్ట్రాలకు చెందిన వీస్. విజయ్ వర్మ పాకలపాటి చైర్మన్ గా వ్యవహరించనున్నారు. ఏ ఐ పి పి మెంబెర్ గా వున్న ఈయన్ని దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ గా నియమిస్తూ దక్షిణాది రాష్ట్రాలలో పంచాయత్ పరిషత్ బలోపేతం తో పాటు 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాలలోని మారుమూల గ్రామాలలో నెలకొన్న నేటి స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేసే బాధ్యతను అప్పగించింది. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించిన సంస్థ అధ్యక్షులు కేంద్ర మాజీ మంత్రి సుభోద్ కాంత్ సహా మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలపై ఎంతో మమేకం వున్న విజయ్ వర్మ ఆయా రాష్ట్రాల అధ్యక్షులు కన్వీనర్ల తో సమన్వయం చేసుకొని అధ్యయన అనంతరం ఈ నివేదికను అందచేస్తారని పేర్కొన్నారు.ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని , తద్వారా క్రింది స్థాయిలో నెలకొని వున్న నిధుల లభ్యత
, మౌలిక వసతులు, సామాజిక సాంఘీక నేపధ్యాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేయడం , జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దేలా సిఫార్సు చెయ్యడం జరుగుతుందని అన్నారు.ఢిల్లీ మయూరి విహార్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ప్రసంగించిన విజయ్ వర్మ మాట్లాడుతూ 1992 లో చట్టంగా వచ్చిన పంచాయతీరాజ్ 73,74 వ ఎమెండ్ మెంట్ నేటికీ సంపూర్ణంగా అమలుకాక పోవడం శోచనీయమని ఈ అధ్యయనం ద్వారా వాస్తవ గ్రామీణ స్థితిగతులను లోతుగా అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలతో బల్వంత్ రాయ్ మెహతా, భారత రత్న లోక్ నాయక్ జై ప్రకాష్ నారాయణ్ గుల్జారీ లాల్ నందా లు ప్రారంభించిన ఈ సంస్థలో స్థానిక సంస్థల సభ్యులు అందరూ చేరి గ్రామీణ భారత వికాసానికై ప్రభుత్వాలకు సూచనలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యవర్గ సమావేశం లో అధ్యక్షులు సుబోధ్ కాంత్ సహాయ్,వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ చౌహాన్, జనరల్ సెక్రటరీ అనిల్ శర్మ , సెక్రటరీ ధ్యాన్ పాల్ సింగ్ మరియు 28 రాష్ట్రాల 8 కేంద్రపాలిత ప్రాంతాల అధ్యక్షులు , కన్వీనర్లు , తెలుగు రాష్ట్రాలనుండి సీనియర్ నాయకులు జన్ను రామచంద్రయ్య , ఎమ్ ఏ జలీల్ , పద్మనాభరెడ్డి , ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు .

# ఆర్ అండ్ బి అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడొద్దు. దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలి,

- ప్రజా ప్రతినిధులు సమస్యపై దృష్టి సారించాలి,
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) మణుగూరు డివిజన్ కార్యదర్శి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 26,**
ఆర్ అండ్ బి అధికారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడొద్దు అని, దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంద) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు సమస్యపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ,ఏటూరునాగారం ప్రధాన రహదారి లో మణుగూరు, తిర్లాపురం మధ్య ఆర్ అండ్ బి రోడ్డు బాగా డ్యామేజ్ అయింది అన్నారు. డ్యామేజ్ అయిన దగ్గర బీటీ తోటి ప్యాచ్ వర్క్ చేసి బాగు చేయవలసిన ఆర్ అండ్ బి అధికారులు, ఆ పని చేయకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, డ్యామేజీ అయిన దగ్గర యాష్ కంకర పోసి చేతులు దులుపుకోవడం వలన, ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ములేస్తుందన్నారు. ఆ ప్రాంతంలో ఆటోలు,మోటార్ సైకిల్ ద్వారా ప్రయాణికులు ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దుమ్ము మొత్తం వారిని ఆవహిస్తుందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ ప్రాంతం గుండా ప్రయాణించే ప్రయాణికుల ఊపిరితిత్తులకు దుమ్ముచేరి ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యపై ప్రజాప్రతినిధులు కూడా దృష్టి సారించాలన్నారు. సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజా ఆందోళన తప్పదన్నారు.

# దీపావళీ బోనస్ విడుదల పట్ల సంస్థ సి యం డి బలరాంకు అభినందనలు.

ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి.




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 26,**ప్రాణాలకు తెగించి ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తు దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికుల శ్రమను గుర్తెరిగిన అధికారి ఎన్ బలరాం సింగరేణి సంస్థకు సి యం డి ఉండడం అభినందనీయమైన అంశం అని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. ప్రతి ఏటా కార్మికుల శ్రమకు ప్రతి ఫలంగా యాజమాన్యం అందించే (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ (పి.ఎల్ ఆర్ ను)దీపావళి బోనస్ ను కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడానికి సంస్థ సి యం డి బలరాం ఉత్తర్వులు విడుదల చేయడంతో శుక్రవారం నాడు కార్మిక ఖాతాల్లో 93,750 రూపాయలు జమ కావడం సంతోషకరమైన అంశం అని తెలిపారు. ప్రతి కార్మికుడు వారి వారి కుటుంబ సభ్యులతో దీపావళి పండుగ సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని పండుగకు ఆరు రోజుల ముందుగానే కార్మికులకు బోనస్ అందించడం కార్మికుల పట్ల ఆయనకు ఉన్న దార్శనికత తెలుపుతుందని తెలిపారు. ఏలాంటి సంఘాలు విజ్ఞాపనలు చేయకముందే కార్మిక అవసరాలు గుర్తెరిగిన అధికారిగా కార్మిక పక్షపాతిగా ఉండి ముందస్తు నిర్ణయం తీసుకొని శుక్రవారం నాడు 358 కోట్లు బోనస్ పంచడం అభినందనీయమైన అంశం అని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున సి యం డి బలరాం కు హృదయ పూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక పక్షాన నిలిచి సి యం డి తీసుకునే నిర్ణయాలు రానున్న రోజుల్లో సంస్థ అద్భుతమైన ప్రగతి లక్ష్యాలు,లాభాల బాట వైపు పయనింప చేయడానికి దోహద పడతాయని అయన తెలిపారు. సంస్థ ప్రగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సి యం డి కి ప్రతి కార్మికుడు బాసటగా నిలవడం వల్ల సంస్థ అద్భుతమైన లక్ష్యాలు సాధిస్తుందని తెలిపారు. 2023బి2024 అర్థిక సంవత్సరం కు కనీసం 30 రోజుల వాస్తవిక హాజరు ఉన్న ప్రతి ఒక్క కార్మికుడు యాజమాన్యం అందించే ఈ దీపావళి బోనస్ కు అర్హులుగా నిలుస్తారని ఈ సందర్భంగా తెలియచేశారు


# క్రీడలతో యువత ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు

- గోపాలరావుపేటలో వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన పాయం వెంకటేశ్వర్లు.



**సి కె న్యూస్, పినపాక నియోజక వర్గం, అక్టోబర్ 26,**
చదువుతోపాటు క్రీడలు కూడా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని, క్రీడల ద్వారా తమ ప్రతిభ లను చాటి జాతీయస్థాయిలో గుర్తింపు పొందినవారు ఉన్నారని, వారి స్ఫూర్తితో యువత ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని గోపాలరావుపేట గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తుందని, ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని యువతకు సూచించారు. టోర్నమెంట్లో పాల్గొనే జట్ల క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్రీడల నిర్వహణ వల్ల యువతలో ఉన్న క్రీడా ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు అచ్చ నవీన్, జంపయ్య, గ్రామ యువతను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్రీడల ప్రారంభంలో భాగంగా తోగ్గూడెం, గోపాలరావుపేట జట్ల మధ్య తొలి మ్యాచ్ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలుత ఎమ్మెల్యే పాయం వాలీబాల్ సర్వీస్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మారెడ్డి, కొర్సా ఆనంద్, ఎండీ బషీరుద్దీన్, ఉడుముల రవీందర్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గొగ్గల నాగేశ్వరరావు, దాట్ల రాజేష్, తోలెం కళ్యాణి, కస్తూరి లింగారెడ్డి, బొలిశెట్టి ప్రభాకర్, చిట్టిమల్ల సతీష్ చారి, కొంపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మూసి ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న కాంచన పెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 26.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి మన్యం నారాయణరెడ్డి బద్దం గౌరారెడ్డి పన్నాల మల్లారెడ్డి నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు పిలాయిపెల్లి బ్రిడ్జి నుండి మాక్త అనంతరం వరకు. మూసి ప్రక్షాళన పునరుద్ధరణ ప్రజా చైతన్య యాత్ర లో పాల్గొని మూసి పునరుద్ధరణకు మద్దతుగా నిలిచినారు.

# ఏజన్సీలో అక్రమ ఇంటి నిర్మాణాలు

- గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే అక్రమంగా ఇల్లు నిర్మాణం
- వ్యవసాయ భూమిలో ఇల్లు నిర్మించి పట్టాభూమిని ఆక్రమించేందుకు భారీకుట్ర
- అక్రమ ఇంటి నిర్మాణానికి అడ్డుపడిన గ్రామస్థులకు బెదిరింపులు

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, అక్టోబర్ 26,,**
ఏజెన్సీలో ఎలాంటి అనుమతులు లేకుండానే ఏజెన్సీ చట్టాలన్నిటికీ తూట్లు పొడుస్తూ వ్యవసాయ పట్టా భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించి వారసత్వ పట్టాభూమిని మొత్తాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే అశ్వాపురం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న గుడవర్తి సత్యనారాయణ కు ఆమెర్ద రెవెన్యూ పరిధిలో 127/7/ఆ/1,127/7/ఆ /2/1 సర్వే నెంబర్లలో మొత్తం 1.12 యకరముల పట్టా భూమి తన తండ్రి పిచ్చయ్య నుండి వారసత్వంగా సంక్రమించగా 40 సంవత్సరాల క్రితమే పెద్దల సమక్షంలో పంచుకున్న ఈపట్టా భూమిలో గుడవర్తిసత్యనారాయణ జామాయిల్ తోట పెంపకం చేపడుతుండగా స్వయాన తన అన్న అయిన గుడవర్తి జనార్ధన్ రావు ఈ భూమిని ఆక్రమించేందుకు కుట్ర పన్ని పథకం ప్రకారం అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టి తనవాటాకు వచ్చిన వారసత్వ పట్టా భూమిని పూర్తిగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని బాధితుడు సత్యనారాయణ అశ్వాపురం పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదుతో ఈఘటన వెలుగులోకి వచ్చింది.భాధితుడు గుడవర్తి సత్యనారాయణ 2022 సంవత్సరం లోనే తన అన్న గుడవర్తి జనార్ధన్ రావు ఆగడాలు గమనించి పెద్ద మనుషుల ద్వారా మందలించినా ప్రయోజనం లేకపోవడంతో భద్రాచలం మొబైల్ కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని పోలీసువారిని ప్రొటెక్షన్ కూడా ఇవ్వాల్సిందిగా కోర్టు ద్వారా ఆదేశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. కోర్టు ఉత్తర్వులను దిక్కరించి అక్రమంగా తనవాటా పట్టా భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న తన సోదరుడు జనార్ధన్ రావు పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అశ్వాపురం పోలీస్ వారికి, డీఎస్పీ రవీందర్ కి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు గుడవర్తి సత్యనారాయణ విలేకరులకు తెలిపారు.



## స్థానికుల ఆరోపణ

తమ గ్రామంలో గుడవర్తి సత్యనారాయణకు చెందిన పట్టా భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణ పనులు ఆపి రాజీ కుదిరిచ్చేందుకు వెళ్లిన తమను సైతం ఒకకిరాయి రౌడీ చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడని, ఏజెన్సీ ప్రాంతంలో అల్లర్లు సృష్టించే రౌడీ మూకలను కట్టడి చేయాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ

ఈవిషయమై ఆమెర్ధ గ్రామపంచాయతీ కార్యదర్శి అనూష ను వివరణ కోరగా అక్రమ ఇంటి నిర్మాణం చేపడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వారికి గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మాణం చేపడుతున్న వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులు కూడా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.


# మూసి ప్రక్షాళనకు మద్దతుగా నిలిచిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 26.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శివయ్య గౌడ్ ఈతప రాములు.బత్తిని లింగయ్య గౌడ్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు పిలాయిపెల్లి బ్రిడ్జి నుండి మాక్త అనంతరం వరకు. మూసి ప్రక్షాళన పునరుద్ధరణ ప్రజా చైతన్య యాత్ర లో పాల్గొని మూసి పునరుద్ధరణకు మద్దతుగా నిలిచినారు.

## సందీప్ ఆటో డ్రైవర్ కు ఐటిడిఏ పిఓ చేతుల మీదుగా 25 వేల రూ" చెక్కు అందజేత.

- చెక్కులు అందజేసిన వారిలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** గోదావరి వరదల సమయంలో వరద ముంపు ప్రాంతాలైన అశ్వాపురం లోని గొందిగూడెం గ్రామంలో నుండి అశ్వాపురం వస్తుండగా అకస్మాత్తుగా వచ్చిన వరదల లో ఆటో కొట్టుకుపోవడం తో కుటుంబాన్ని పోషించుకోవడం ఇబ్బంది పడుతున్నానని పిఓ దృష్టికి తీసుకురాగా కుటుంబాన్ని పోషించు కోవడానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ పోషణ కోసం అందించడం జరిగిందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.

శనివారం ప్రాజెక్టు అధికారి చాంబర్లో సందీప్ ఆటో డ్రైవర్ కు ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా 25 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఆటో నడుపుకొని జీవనోపాధి పొందుతున్న సందీప్ ఆటో కొట్టుకు పోవడంతో కుటుంబాన్ని పోషించు కోవడం ఇబ్బంది పడుతున్నానని తన దృష్టికి తీసుకురాగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వెంటనే పి ఓ దృష్టికి తీసుకొని రాగా ఆయన స్పందించి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి జీవనోపాధి పెంపొందించు కోవడానికి ఆర్థిక సాయం అందించారని, ఆ చెక్కును ఐటీడీఏ పీవో బి. రాహుల్ చేతులమీదుగా సందీప్ ఆటో డ్రైవర్ కు అందించినట్లు ఆయన అన్నారు. అలాగే గొందిగూడెం గ్రామంలోని పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు అర్హత మేరకు పాయం మల్లమ్మ, కన్నయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, సుమలత, కనితి రత్తమ్మ, పాయం వీర నారాయణ, కలబోయిన ముత్తయ్యల కు వారి పంట భూములకు సంబంధించిన పెండింగులో ఉన్న పోడు పట్టాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, ఏడి అగ్రికల్చర్ భాస్కర్ మరియు పట్టాదారులు తదితరులు పాల్గొన్నారు.


## సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు ఆసరా.

- సిఎంఆర్ఎఫ్ పథకాన్ని పెదలు సద్వినియోగం చేసుకోవాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- 166 మంది లబ్దిదారులకు రూ .61.65లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** సిఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద కుటుంబాలకు వరమని, ప్రతి పేద కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని 166 మంది సిఎం ఆర్ఎఫ్ పథకం క్రింద రెండో దఫా మంజూరైన చెక్కులను శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత ప్రభుత్వం విధించిన రూ.60 వేల కటాఫ్ నిబంధనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం వల్ల పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ నిబంధనను సడలించాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో వైద్యం కోసం  పేదలు వెచ్చించి ప్రతి పైసా ప్రభుత్వం తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేస్తే పేదలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి నష్టపోయో పరిస్థితి ఉండదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం పేదలకు అందేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి  మురళి, ఎస్ కె ఫేహీమ్, పొలమురి శ్రీనివాస్,  కౌన్సిలర్లు, నాయకులు నునవాత్ గోవిందు, గోపాల్ రావు, బోయిన విజయకుమార్,  దుర్గ, సత్యనారాయణ చారి, మురళి, లక్ష్మీనారాయణ, సపవట్ రవి ఖయుమ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**వేములపల్లి సికె న్యూస్ అక్టోబర్ 26:** వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పురాణపు ఏలియా, సందనబోయిన అంజయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు.  విషయం తెలుసుకున్న మిర్యాలగూడ తాజామాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు శనివారం స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబసభ్యులనుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్,జెర్రిపోతుల రాములు గౌడ్, షేక్ మౌలాలి, చంద్రయ్య,వెంకటేశ్వర్లు,తరి సైదులు, వెంకన్న, జగన్,రమేష్ నారాయణ,అశోక్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ మరియు 4జి సేవలు అందించాలి.

- తారాచంద్ (సీ సీ ఏ) కంట్రోలర్ మరియు కమ్యూనికేషన్ అకౌంటింగ్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ ఎస్ తారాచంద్  సీ సీ ఏ) ( కంట్రోలర్ మరియు కమ్యూనికేషన్ అకౌంటింగ్ ) జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి జిల్లాలో బిఎస్ఎన్ఎల్, టి ఫైబర్ వారు చేపడుతున్న ఇంటర్నెట్ 4జీ మొబైల్ టవర్స్ అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా సీసీఏ తారాచంద్ మాట్లాడుతూ నేటి రోజుల్లో సెల్ మరియు అంతర్జాల సేవలు చాలా అవసరమని ప్రభుత్వ సేవలు పొందేందుకు ప్రాధాన్యత బట్టి టవర్లు నిర్మాణం చేపడతామన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతాల్లో కూడా బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, 4జి మొబైల్ సేవలు అందించడం కోసం  కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఇంటర్నెట్ మరియు ఫోర్ జి మొబైల్ సేవలు అందించడం కోసం తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో బిఎస్ఎన్ఎల్ వారు చేపడుతున్న అభివృద్ధి పనులు జిల్లా పంచాయతీ మరియు జిల్లా ప్లానింగ్ అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. మారు మారుమూల ప్రాంతాలలో టవర్లు ఏర్పాటు చేయటానికి ప్రజల్లో రేడియేషన్ గురించి వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. తద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులు మరియు ప్రజల అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎన్ఐ సిడిఐజి సుశీల్ కుమార్, బి.ఎస్.ఎన్.ఎల్ డీజీమ్ శ్రీనివాస్, ఏజీఎం సుధీర్, ఎస్ డి ఈ సక్రు నాయక్, షకీల్, బాలాజీ, ఏ ఏ ఓ ఉదయ్, ఓ ఎస్ శివరాంజీ, టీ . ఫైబర్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 28వ తేదీన రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి జన్మదినం వేడుకలను ఘనంగా జరపాలి.



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం ఈ నెల 28 తేదీన జరుగనున్నదని, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలని డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప నగర్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సోమవారం జరిగే శీనన్న జన్మదిన కార్యక్రమాల్లో భాగంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద బర్త్ డే కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, రోగులకు పండ్లు రొట్టెల పంపిణీ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. పొంగులేటి మరింత అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ హిందూ, ముస్లిం, క్రైస్తవ దేవాలయాల్లో పూజలు,అనాధలకు అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నామని కొత్వాల అన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి.

పొంగులేటి జన్మదినం సందర్భంగా ఈ నెల 28, 29, 30 తేదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కొత్వాల పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి  సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, కందుకూరి రాము, చింతా నాగరాజు, కాపర్తి వెంకటా చారి, నాగి రెడ్డి, ఎస్.కె . చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధర్మసోత్ ఉపేందర్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి, నవభారత్ రాము, సూర్యకిరణ్, గంధం నరసింహ రావు, సాంబయ్య, పాకాలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీనివాసరావు, బానోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూసి ప్రక్షాళనకు మద్దతుగా నిలిచిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐటి పాముల రవీందర్ . పబ్బుసురేందర్ మైసొల్ల లక్ష్మీనరసింహ శెట్టయ్య. తిరుపతయ్య. ఎమ్ నరసింహ.నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు పిలాయిపెల్లి బ్రిడ్జి నుండి మాక్త అనంతరం వరకు. మూసి ప్రక్షాళన పునరుద్ధరణ  ప్రజా చైతన్య యాత్ర లో పాల్గొని మూసి పునరుద్ధరణకు మద్దతుగా నిలిచినారు.

## బాపనగుంట రాజుపేట గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించండి

సిపిఎం శాఖ మహాసభలో మాట్లాడుతున్న కొడిశాల రాములు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 26,,** మణుగూరు:- రాజుపేట బాపనగుంట గ్రామ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల ఒరిగింది ఏమీ లేదని, రెండు దొందు దొందే అని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా  కొడిశాల రాములు మాట్లాడుతూ... 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ అదే పరిస్థితి 6 గ్యారంటీలు పెద్ద బోగస్ అని  బస్సును బోసిగా చూపించి మహిళలను మోసం చేస్తున్నారన్నారు. ప్రతి మహిళకు 2500 రైతులకు రైతు భరోసా గ్రామాల సమస్యలు పరిష్కరించిన పాపన పోయింది లేదన్నారు. బాపనగుంట గ్రామంలో సైడ్ కాలువలు లేక  వర్షాకాలం వస్తే మోకాళ్ళ లోతు బురదలో ప్రజలు  నరక వేదన అనుభవిస్తున్నారని  రాజుపేట గ్రామంలో అభివృద్ధికి నోచుకోక  చాలా సంవత్సరాలు పడుతుందన్నారు. సింగరేణి పరిహాక  ప్రాంతమైన రాజపేటకు సింగరేణి స్వస్థత ఇవ్వాలని  వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన పరిస్థితి సింగరేణి పై ఉందని  మున్సిపాలిటీలో పరిధిలో ఉన్నటువంటి ఈ రెండు గ్రామాలకు  అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి  రెండు గ్రామాలకు  ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.  ఈ శాఖ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు, డి. కోటయ్య, సీతమ్మ, ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ పాల్గొన్నారు. నూతన శాఖ కార్యదర్శిగా డి. కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖలో పలు తీర్మానాలు 1) రాజుపేట గ్రామపై సింగరేణి స్పష్టత ఇవ్వాలని. 2) కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీ లమలు చేయాలని

3) బాపనగుంట గ్రామానికి  సైడ్ కాలువలు నిర్మించాలని.

4) నిత్యవసర సరుకులకు ధరలు తగ్గించాలని.- తీర్మానం చేశారు

# వలిగొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా బేలిదే నాగేశ్వర్ ఎన్నిక.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో  ఆర్యవైశ్య సభ్యులు అందరూ కలసి  మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నాగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెలిదే నాగేశ్వర్ సేటును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఎన్నికైన అధ్యక్షున్ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు శాలువాతో సన్మానం చేసినారు. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావును కలిసిన బాలకృష్ణ..



**తల్లాడ అక్టోబర్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావును బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ కలిశారు. శనివారం తల్లాడకు వచ్చిన ఆయనను బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను సంస్థ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి ఆయనకు వివరించగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాతా భాస్కర్ రావు,  రంగంబంజర మాజీ ఎంపిటిసి పగడాల లచ్చిరెడ్డి, మల్లవరం మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఉన్నారు.

## నేడు ఐటిసి ప్రథమ్ సంస్థ వారి జాబ్ మేళా

**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, అక్టోబర్ 26,** ఐటిసి ప్రథమ్ సంస్థ వారు జాబ్ మేళాను పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించినట్లు తెలిపారు. 18- 35 సంవత్సరాల యువతీ, యువకులు తమ పేర్లను నమోదు చేసుకోగలరని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు క్యాస్ట్ జిరాక్స్ పాస్ ఫొటోస్ -5 తీసుకురావాలని తెలిపారు. ఎలక్ట్రికల్, బ్యూటీషియన్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కలవని తెలిపారు. ఈ నెంబర్కు 9908477130 కాంట్రాక్ట్ కావాలని తెలిపారు.

# కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను రద్దు చేయాలి.

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,**
సేవాలాల్ సేన సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ పట్టణాలు పరిసర గ్రామాలను కలుపుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 177 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేయడం వల్ల ఏజెన్సీ గిరిజన ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు ఏజెన్సీ హక్కులను గిరిజన ప్రజలు కోల్పోతారని వారికి రావాల్సిన ఉద్యోగాలు గిరిజన హక్కులు అన్ని కూడా హరిస్తాయని అన్నారు అభివృద్ధికి ఎవరు అడ్డంకి కాదని ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నా కూడా లక్ష్మీదేవి పల్లి ,చుంచుపల్లి ,సుజాత నగర్ ,మండలాలలో ఉన్న గ్రామాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఉన్నాయని అన్నారు చుంచుపల్లి మండలం విద్యా నగర్ గ్రామ పంచాయతీ ఉదాహరణగా తీసుకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతూ వస్తుందని ఈ మండలంలో సీఎంఆర్ షాపింగ్ మాల్స్, జీవి మాల్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్ , మరెన్నో కార్పొరేట్ సంస్థలు ఏజెన్సీ ప్రాంతం లోనే ఉన్నాయి కాబట్టి అభివృద్ధికి ఏజెన్సీ గ్రామాలు ఏ మాత్రం అడ్డంకి కాదని అన్నారు ఇది కేవలం కుట్ర పూరితంగా ఈ గ్రామాలను మున్సిపల్ కార్పొరేషన్ చేసి అక్కడున్న గిరిజన ప్రజల భూములను లాక్కునిందుకే కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు.
ఏజెన్సీ ప్రాంతాల జోలికి వస్తే తాడో పేడో తేల్చు కోవడనికి సేవాలాల్ సేన వెనుకడుగు వేయదని అన్నారు. భారత రాజ్యాంగం ఏజెన్సీ చట్టాలను గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చట్టాలు ఈ జిల్లాలో అమలౌతున్నాయని, వాటిని కొంతమంది బడాబాబుల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రచారం అని అన్నారు.గిరిజన ప్రజలను అభివృద్ధి పేరిట మోసం చేయాలని చూస్తున్న స్థానిక ఎంఎల్ఏ.
5 వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ప్రాంతాలు 1/70 చట్టం, పీసా చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో ఈ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ భాగాన్ని అభివృద్ధి పేరిట విధ్వంసానికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు.
మున్సిపల్ కార్పొరేషన్ వలన ఏజన్సీ గిరిజన ప్రజలకు ఎలాంటి లాభమో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏజెన్సీ 5 వ షెడ్యూల్ ప్రాంతాన్ని మున్సిపల్ కార్పొరేషన్ చేయడం వలన స్వయం 100 రోజుల ఉపాధి, ఐటీడీఏ, ద్వారా వచ్చే అభివృద్ధి పథకాలు సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్, ఎంపీటీసీలు, జడ్పిటిసి లు ,ఎంపీపీ, వంటి పదవులతో పాటు వివిధ రకాల ఉద్యోగాలు గిరిజన ప్రజలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని, పీసా చట్టం ప్రకారం పీసా గ్రామ సభ ల ద్వారా చేసే అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కోల్పోతారని అన్నారు.
కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీల తో పాటు చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల లోపల కొన్ని ఏజెన్సీ గ్రామాలను కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ చేసే ప్రయత్నాల ను విరమించుకోవాలని హెచ్చరించారు.
లేనియెడల దశల వారిగా ఉద్యమాలు ఆందోళనలు కార్యక్రమాలకు సేవాలాల్ సేన తీసుకుంటు%శీ%దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ రాందాస్ నాయక్ రాజేందర్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ..

వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతులమీదుగా అందజేత..




**తల్లాడ అక్టోబర్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మోదుగు రాములు, తంబళ్ల రత్తమ్మకు
బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం చేయూతనందించారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే గ్రామ పెద్దలు బద్దం కోటిరెడ్డి తన దృష్టికి తీసుకురావడంతో ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల వారికి అవసరం అయ్యే మందులు, నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో కొన్ని గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేశామని, మిగతా గ్రామాలకు కూడా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, గ్రామ నాయకులు, పెద్దలు బద్ధం కోటిరెడ్డి, ధర్మసోద్ దశరథ్ నాయక్, కాంపెల్లి వంశీ, బోనాసి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు నిర్మాణం వెంటనే నిలిపివేయాలి- ఆర్టిఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి



**వేములపల్లి సికె న్యూస్ అక్టోబర్ 26 :**వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం లో నూతనంగా నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు అనుమతులు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిలిపి వేయాలి, ఇప్పుడు ఉన్న మిల్లుల నుండి వచ్చే దుమ్ము ధూళి పొగ వల్ల శెట్టిపాలెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దుమ్ము ధూళి బూడిద తో వాతావరణం కాలుష్యం అయితుంది, మిల్లుల నుండి వచ్చే వ్యర్థలు పంట కాల్వ లలో కలిసి పంటలు సరిగా పండడం లేదు, వాగులో ఆ వ్యర్థలు కలిసిన నీళ్లు మూగ జీవాలు తాగి చాలా పశు వులు గోర్లు మేకలు చనిపోతున్నాయి అనారోగ్య బారిన పడుతున్నాయి, మిల్లుల నుండి వచ్చే పొగ పీల్చుకొవడం వల్ల శ్వాస కోశా వ్యాధులు వస్తున్నాయి, రోడ్డు మీద పోయే వాహనదరుల కన్నలో బూడిద పడడం వల్ల చాలా ప్రమాదలు జరుగుతున్నాయి కావున ఆ మిల్లు ఎవరు అనుమతులు ఇచ్చిన పెద్ద ఎత్తున నిరసన చేయడం జరుగుతుంది, జిల్లా కలెక్టర్ గారు మీరు కూడా వెంటనే స్పందించి అనుమతులు నిలిపి వేయగలరు అని కోరుకుంటున్నాను,

# నీలాద్రి ఆలయంలో ఆ పరమేశ్వరుని దర్శించుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సికె న్యూస్ :**పెనుబల్లి మండలం నీలాద్రి గ్రామంలో శనివారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి , ఆ స్వామి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను, వడ్డే రామారావు, తాళ్ల జోసెఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనన్నారు

# రామయ్యకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు....

కార్యక్రమంలో పలువురు మండల నాయకులు....



**తల్లాడ అక్టోబర్ 26, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...**
తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన మారుతి రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు శనివారం ఆయన దశదిన కార్యక్రమం వారి స్వగ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రామయ్య మండలంలో అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తిని అంతేకాకుండా మండలంలో అన్ని వర్గాల ప్రజానీకానికి సుపరిచితులుగా ఉండేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గీదేవర వెంకటలాల్,పినపాక మాజీ ఉప సర్పంచ్ వజ్రాల రామిరెడ్డి,సత్తుపల్లి మాజీ ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతి,తెలగవరం గ్రామ విడిసి మాజీ చైర్మన్ మువ్వ మురళీధర్ రావు, నాయకులు బద్దం కోటిరెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...

- ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 5 న హైదరాబాద్, ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి.
- టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి,



**సీకే న్యూస్, పినపాక నియోజకవర్గం అక్టోబర్ 26,**
తెలంగాణలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 5 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ఆటో కార్మికులను కోరారు. శనివారం మణుగూరు పట్టణంలోని వివిధ ఆటో అడ్డాల వద్ద జరిగిన సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలు చేయడం మంచి విషయమే అయినప్పటికీ, ఈ పథకాన్ని సమీక్షించవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం కారణంగా చదువుకున్న యువత ఉపాధి లేక అనేక మంది ఆటోలను కొనుక్కొని ఉపాధి పొందుతున్నారు అన్నారు. ఉచిత ప్రయాణం పథకం వలన ఆటో కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకమైందన్నారు. ఆటో కార్మికులను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ,ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 5న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశాల్లో ఆర్. వెంకట్, శంకర్ ఎస్కె , మూర్తి, ఎస్కే. బోహెల్ షావలి, బి.రాజేష్ వి. ప్రసాద్ ఎం. రాజయ్య బి.సూర్య. నారాయణమూర్తి, ఎస్. వెంకటేశ్వర్లు ,ఎస్కే అబ్బాస్ , డి. చారి , వి రాములు, పి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కీ. శే.రామయ్య కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ అక్టోబర్ 26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
శనివారం తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో మారుతి రామయ్య దశదినకర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతుకూరి శ్రీనివాసరావు,తూము నరసింహారావు, భూక్య కాళోజీ, వారాల అజయ్, కటుకూరి ప్రకాష్ రావు, వెంకటేష్, బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి క్షేత్రంలో భక్తుల రద్దీ. స్వామివారి నిత్య రాబడి రూ.20.05 లక్షలు.



**సికే న్యూస్ అక్టోబర్ 26 యాదగిరిగుట్ట**
శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ వేదోక్తంగా అర్చకులు నిత్య పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగే సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం జరిగిన వెండి జోడు సేవలు, కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. స్వామివారి ఆలయ నిత్య రాబడిలో భాగంగా శనివారం రోజున రూ. 20,05,452,వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంపత్ కుమార్ చార్యులు, మురళి కుమార్ చార్యులు, శ్రీకాంత్ చార్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.


# సి సి ఎల్ 3 టోర్నమెంట్ క్రికెట్ ప్రారంభించిన చేగుంట తాసిల్దార్






**అక్టోబర్ 26 ( సీ కే న్యూస్)** చేగుంట : చేగుంట మండల పట్టణ కేంద్రంలో శనివారం ఆదివారం రెండు రోజులు జరుగు సీసీఎల్ 3 టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సి సి ఎల్ 3 టోర్నమెంటుని చేగుంట తాసిల్దార్ సత్యనారాయణ ప్రారంభించినారు. దీనికి స్పాన్సర్ గా అయిత పరంజ్యోతి, కో స్పాన్సర్ గా సయ్యద్ ఉషాముద్దీన్ లు ఉన్నారు. చేగుంట మండల పరిషత్ ఆఫీస్ ఎదురుగా జరుగుతున్నటువంటి ఈ టోర్నమెంట్ కి క్రీడాకారులు చేగుంట, నార్సింగ్, శంకరంపేట (రా ), దౌల్తాబాద్ మండలాల నుండి యువకులు10 టీములుగా ఏర్పడి పాల్గొన్నారు . ఈరోజు జరిగినటువంటి మ్యాచ్ లో కేకే కింగ్స్ ఓనర్ క్రాంతి అండ్ టీం కెప్టెన్ విష్ణు, టీం సభ్యులు ఆడిన రెండు మ్యాచ్లలో విజయం సాధించారు, ఆదివారం నాడు సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్లు జరుగుతాయి అని నిర్వకులు తెలిపారు,ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన టీం సభ్యులకు విన్నర్ టీం కి 30,000, రూపాయలు రన్నర్ టీం కి 20,000 రూపాయలు బహుమతి ఇవ్వబడును.అని నిర్వకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ సత్యనారాయణ, అయిత పరంజ్యోతి, కరణం గణేష్, వడ్ల నవీన్, గోవింద్,సంద్రుగు స్వామి, పల్లె క్రాంతి కుమార్, డిష్ రాజు, సాబెర్,రఫీక్,నరేందర్,రాజగౌడ్,ప్రశాంత్ కుమార్, ప్రవీణ్, శ్యామ్, మహేష్, నేడు గెలుపొందిన కేకే కింగ్స్ టీం సభ్యులు విష్ణు, నవీన్, ఎత్తేశామ్, భానుచందర్, నాని, పీర్దోస్, అద్నాన్, ముస్తాక్, మారుఫ్, హర్షద్, బివి నాయుడు, మహేష్, జీవన్, ముస్తాక్, అఖిల్, అమీర్, బాలకృష్ణ, కమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి స్వామి వారి ని దర్శించుకున్న మంత్రి వా సంశెట్టి సుభాష్



**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 26 :**ఆంధ్ర ప్రదేశ కార్మిక. కర్మాగార. వైద్య బీమా సేవ శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ .యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయం మర్యాదలతో స్వాగతం తెలిపి దర్శనం అనంతరం స్వామివారి చిత్ర పటం.లడ్డు ప్రసాదం ఆలయ ఈవో భాస్కరరావు అందజేయగా. వేద ఆశీర్వచనాలు అర్చకులు అందజేశారు.

## క్రీడా పోటీల ఏర్పాట్ల పరిశీలించిన ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ,నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 28 నుండి 3 రోజుల పాటు జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీల ఏర్పాట్లను ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, భోజ్యా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పునర్జీవమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. ఎంపీ చా మల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా సికే న్యూ స్ యాదగిరి గుట్ట (మధు )అక్టోబర్ 26** మూసి నది కి చేరుకున్న ఎంపీ చామల. దక్షిణ కోరియా రాజధాని సీయోల్ నగరం లో ఉన్న కొన్ని నదులను పునరుజివం చేసిన విధానాన్ని రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు అధికారుల తో పాటు అయిదు రోజుల పర్యటన ముగించుకొని పిల్లాయిపల్లి మూసి రైతుల అవగాహన యాత్ర కార్యక్రమానికి హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.. యాదాద్రి భువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లి (మ) పిల్లయిపల్లి నుంచి మక్తా అనంతరం వరకు మూసి ప్రక్షాళన చేయాలని రైతులు, కులవృత్తి దారులు మహిళలు, పార్టీలకు అతీతంగా కార్యకర్తలు నాయకుల తో కలిసి మూసి బ్రిడ్జి మీద అవగాహన యాత్రలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గార్లు.

ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ...

కెసిఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు కు డీపీర్ లు లేకుండా కట్టి ఆగం చేశారు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. మూసి నదిని పీపీపీ ప్రైవేట్ పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి నదికి ఇరువైపులా శాపింగ్ మాల్స్ కట్టాలి అనే ఉదేశ్యం లో సీఎం రేవంత్ రెడ్డి గారు ఉన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విదంగా కార్యక్రమం చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నాయి.

హైదరాబాద్,రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజల యొక్క మురికి నీళ్ల కష్టాల్ని తీర్చాలని మూసి నది మీద ఉన్న ప్రజలు, చేతి వృత్తుల వారు తదితరులు మురికి కూపం లో ఉంటున్నారు.వారికి డబుల్ బెడ్ రూమ్లు ఇచ్చి, వారిని మురికి కూపం నుంచి రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నాయి ప్రజలు వారి విష ప్రచారం తిప్పి కొట్టాలి మూసి పరివాహక రైతులను కడుపు కొట్టె ప్రయత్నం చేస్తుర్రు ప్రతిపక్షాలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు, ఎంపీ ఈటల రాజేందర్ గారు ఇక్కడనేమో రాజకీయం , ఢిల్లీలో గొప్పలు చెప్తున్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ గారు గంగా నది ప్రక్షాళన చేస్తే గొప్ప.. మా ప్రభుత్వం తెలంగాణ లో మూసి నది చేస్తే తప్పు.. మీ అయ్యా కెసిఆర్ ఏ రైతుకు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కె టి ఆర్.. దక్షిణ కొరియా రాజధాని సీయోల్ నగరంలో ఉన్న నదులు వాటి ప్రక్షాళన చేసిన విధానం, వేస్ట్ చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి తదితర వనరుల పునర్వినియోగంపై అక్కడి రివర్ ఫ్రంట్ అధికారులతో చర్చలు సమావేశాలు చేశాము.

పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సీయోల్ లో వినియోగిస్తున్నారు. సీయోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగిచియాన్ నది హైదరాబాద్ మధ్యలో ప్రవహించే మూసీ నది లాగా ఒకప్పుడు మురికిమయంగా ఉండేది. ఆ నది కి పునరుద్యోగం పోశారు నేడు అత్యంత సుందర నగరంగా సియోల్ మారిందని, తలపెట్టిన ముసి నది ప్రక్షాళనతో హైదరాబాద్ నగరం కూడా మరో సియోల్ నగరంగా మారనుంది.. నాడు మూసి నదికి ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులకు తాతలకు తెలుసు, వెనుకటి రోజులలో ఈ మూసీ నది నీళు త్రాగే వారట అట్లాంటి మూసీ నది నీళ్లను నేడు మూగజీవాలు కూడా తాగే పరిస్థితి లేదు, మూసీ నది పరివాహక ప్రాంతంలో పండినటువంటి పంటను అమ్ముకునే పరిస్థితి లేదు, కొనేవాళ్ళు లేరు,తినే పరిస్థితి లేదు. మూసీ నదిలో ఉన్నటువంటి చేపలను కూడా అమ్ముకునే పరిస్థితి లేదు తినే పరిస్థితి లేదు. పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి కొన్ని గ్రామాలలో కూడా గొర్రెలకు, గేదెలకు సూడి నిల్వక సంతాన ఉత్పత్తి తగ్గినటువంటి పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి.

ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి నాటి పరిస్థితి తెచ్చుకుందాం భావితరాలకు రక్షణగా ఉందాం... కాపాడుకుందాం..

కాబట్టి మీ రైతులందరికీ విన్నపం చేస్తున్న మూసి ప్రక్షాళన చేయాలంటే మీ సపోర్ట్ అవుసరం ఉంది పరివాహక రైతులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మూసి నది ప్రక్షాళనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా లోని ముఖ్య నాయకులు,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు, మహిళ రైతులు, మూసీ నదిపై ఆధారపడి జీవనం సాగించే చేతువృత్తుల వారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూసి ప్రక్షాళన ప్రజా చైతన్య యాత్ర ర్యాలీలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.




**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 26.** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మరియు వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు .బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం .

ప్రజా చైతన్య యాత్ర ర్యాలీలో పాల్గొని మూసి ప్రక్షాళన పునరుద్ధరణ కు మద్దతు తెలిపినారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- రౌడీ షీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల కదలికల పై నిరంతరం నిఘా ఏర్పాటు చేసుకోవాలి.
- ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతున్నాయో తెలుసుకుని, వాటి పరిష్కారాని కి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు, సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను, ఫైళ్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ, ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి విధుల పరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తే అట్టి వారిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను అడిగి వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సై నాగుల్ మీరా,సూర్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణ సాగర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 26,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో.. కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ లోని పలు అభివృద్ధి పనులు, మరియు త్వరలో ఆవిష్కరించబోయే కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ పనులు పై చర్చించారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పనితీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు... ఈ సమావేశంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి,డిసిసి మైనార్టీ అధ్యక్షులు మహిమూద్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, మండల నాయకులు కాటం వెంకట్రామిరెడ్డి, కృష్ణ సాగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొట్టే బాలయ్య,మహిళా నాయకురాలు బోడ దివ్య, ధారా రాము, గుర్రం సురేష్, బాధావత్ సురేష్,తాటి వెంకటేశ్వర్లు,పోడియం సాంబ, ఓడిత్య శ్రీను, సోందే గోవిందు, గుండి రాజేష్, సోడే అర్జున్,పాయం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు..

## న్యూ డెమోక్ర సీ నాయకుడుదూడలవెంన్న.వర్ధంతి..

**సికే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 26 :** ప్రతి షటనో ద్యమం లో అమరుడై న వీరుడు దూడల వెంకన్న 35 వర్ధంతి సందర్భంగా శారాజిపేటలో పార్టీ శ్రేణుల నివాళు లు.

భూమి, భుక్తి, దోపిడీ నుండి విముక్తి కోసం ప్రతిఘటన పంథాలో పోరాడుతూ అరాచక .శక్తులచే హత్య చేయబడ్డ దూడల వెంకన్న 35వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరులు దూడల వెంకన్న, అయిల వీరస్వామి, దేవందర్, ఉప్పు నర్సింహాలకు శారాజిపేటలో నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పార్టీ జండాను గ్రామ కార్యదర్శి అయిల యాకయ్య ఆవిష్కరించిన అనంతరం రెండు న్యూడెమోక్రసీల డివిజన్ కార్యదర్శులు ఇక్కిరి సహదేవ్, బేజాడి కుమార్ లు మాట్లాడుతూ పేద ప్రజల శ్రమను దోచుకుంటున్న దోపిడీ దారులకు ఎదురు నిలిచి కట్ట నర్సింహరెడ్డి స్పూర్తితో ప్రతిగటనోద్యమంలో పోరాడి, యువకులను కూడగట్టి ప్రగతిశీల బాటలో నడుపుతూ ఈ సమాజ మార్పు కోసం పోరాడిన వీరుడు దూడల వెంకన్న అనీ,రాజ్యం నిర్బంధాలను, శత్రువు దాడులను దైర్యంగా ఎదుర్కొంటూ ప్రజలే జీవితంగా బతికాడనీ, కుటుంబం కన్నా ప్రజలే ముఖ్యమని తన ప్రాణాలను వదులుకున్నాడని, పేద ప్రజల జీవితాల మార్పు కోసం అయిల వీరస్వామి, దేవందర్ లు




సైతం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, ఆ వీరులకు నివాళులు అర్పించడం అంటే, వారు కోరుకున్న సమాజం కోసం పోరాడడమే అనీ, విప్లవ శక్తులు ఐక్యమయ్యి ఒకతాటి పైకి రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఐ. కె.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు చిరబోయిన రాజయ్య, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.సీత, కొమురయ్య, వీరమల్లు, తమ్మడి అంజయ్య, ఎలగందుల సిద్దులు,నెమిలే స్వామి, వంగల నర్సింహ రెడ్డి,ఆర్.ఉదయ్, గాజుల వెంకటేష్, శ్రీను, బుర్ర మల్లయ్య, కాన్రాజు రమేష్,మధు సూధన్, రాజిరెడ్డి, అంజయ్య, రాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా అయినాల ఏకగ్రీవం...

**– పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటన...**

**–అయినాల నియామకం పట్ల సర్వత్ర ప్రజానీకం హర్షం...**

**తల్లాడ అక్టోబర్ 26, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....** సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా యువకుడు, ప్రజా నాయకుడు అయినాల రామలింగేశ్వర రావు ను రెండవసారి వెన్నుకోవటం జరిగింది 15 మందితో మండల కమిటీని నున్న నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగినది ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను కార్మికులను యువతను ఈ ప్రభుత్వాల యొక్క ఆర్థిక విధానాల వల్ల వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మొత్తం కూడా దెబ్బతినే పరిస్థితిలో ఏర్పడినవి ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడే విధంగా ప్రస్తుతం ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన విధానం లేదు అని ఆయన అన్నారు ప్రస్తుతం ఉన్న యువత నిరుద్యోగం వల్ల యువత మత్తు పానీయాలకు డ్రగ్స్ కు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితులను సరిదిద్దవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనికిరాని హామీలు ఇచ్చి ప్రభుత్వ ప్రజలను వారి జీవితాలలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మాచర్ల భారతి జిల్లా నాయకులు తాత భాస్కరరావు బుక్య వీరభద్రం సేలం సత్యనారాయణ రెడ్డి షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ పులి కృష్ణయ్య కళ్యాణ కృష్ణయ్య ఆధురి జీవరత్నం నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య ముచ్చంతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు..



## ఇప్పగూడెం లో వైద్య శిబిరం



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్** ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామం లో మాత శిశు సంరక్షణ వైద్య అధికారి యోహిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా
గర్భవతులను, బాలింతలను మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ నెలలో డెలివరీ కోసం ఉన్న గర్భవతులను ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగింది.

గ్రామాలలో పరిసర పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిలవ ఉన్న నీరుని పారబోయాలని,రాత్రిపూట దోమతెరలు వాడాలని,
గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువనందున చిన్నారులు పెద్దలు, జాగ్రత్తలు పాటించాలని,చిన్నపిల్లలను ఒంటరిగా బయటికి పంపరాదని తల్లిదండ్రులకు వైద్యాధికారి అవగాహన కల్పించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల గ్రామాలలో 30 సంవత్సరాలు నిండిన వారికి రక్తపోటు,మధుమేహం ఇతరత్రా వ్యాధుల పట్ల పరీక్షలు నిర్వహించారు.

గ్రామంలో ఆశ కార్యకర్తలు ముందు రోజునే సమాచారం ఇవ్వడంతో శిబిరం వద్ద గ్రామప్రజలు పరీక్షలకు హాజరు అయ్యారు.శిబిరంలో పరీక్షించుకున్న వారి వివరాలు...
42గర్భవతులు, నలుగురు బాలింతలు,ఇద్దరు రక్తపోటు ఉన్నవారు కాగా 22మంది మధుమేహంతో బాధపడుతున్నారని తెలిపారు.మిగతా వారికి పరీక్షలు చేసి వారికీ మందులను వైద్యాధికారి అందజేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో వైద్యాధికారి యోహిత హెల్త్ సూపర్వైజర్స్, వెంకటరమణ, కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్అనుష, ఆశా కార్యకర్తలు, మాలతి, శివ కుమారి గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న యరగాని నాగన్న గౌడ్

**నాగన్న గౌడ్ ను ఘనంగా సన్మానించిన ఆత్మీయులు**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 26** సోషల్ సర్వీస్ విభాగంలో ప్రజలకు సేవ చేసినందుకు రాష్ట్ర ఐఎన్టియుసి నాయకులు యరగాని నాగన్న గౌడ్ కు గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు ఆయన ఇంటి వద్ద ఆయన ఆత్మీయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాయకుడిగా సేవకుడిగా ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి ఆయన అడుగు నిరంతరం ప్రజల వైపే తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని నిరంతరం ముందుకు సాగుతూ ప్రజల్లో ఒకడిగా ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతున్నారని అటువంటి గొప్ప వ్యక్తికి గౌరవ డాక్టరేట్ రావడం చాలా హర్షించదగిన విషయం అని రాబోయే రోజుల్లో నాగన్న గౌడ్ కు మంచి మంచి పదవిలో రాణించాలని కోరుకుంటూ ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండాలని వారు కోరారు.

ఇట్టి కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మేళ్లచెరువు ముక్కింటి సూర్యాపేట జిల్లా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతి కుమార్ సలిగంటి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చీర కట్టి చిన్నది భలే క్యూట్ ఉన్నది



అక్కినేని వారి 'మనం' సినిమాలో చిన్న పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్ కు పరిచయం అయిన ముద్దుగుమ్మ రాశి ఖన్నా. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా మారిన రాశి ఖన్నా తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకుంది. అయితే స్టార్ హీరోలకు జోడీగా మాత్రం ఈ అమ్మడికి నటించే అవకాశాలు దక్కలేదు. ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్ లో మళ్లీ బిజీ అవ్వాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ తన సొంతం అంటూ ఈ అమ్మడు నిరూపించింది.

ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మడు ఆ తర్వాత వెంటనే జోరు, జిల్ సినిమాల్లో నటించింది. కెరీర్ ఆరంభంలో కాస్త బరువు ఎక్కువగా ఉన్న రాశి ఖన్నా తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో రాణించాలంటే బరువు తక్కువ ఉండాలి, సన్నగా నాజూకుగా ఉండాలని బరువు తగ్గింది. బరువు తగ్గిన తర్వాత రాశి ఖన్నా మరింత అందంగా కనిపించింది. దాంతో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది. ఒకానొక సమయంలో ఖాళీ లేనంత బిజీగా సినిమాలు చేయడం ద్వారా కొన్ని సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందట. ఇప్పుడు మాత్రం కోలీవుడ్‌లో ఈ అమ్మడు సినిమాలు చేస్తోంది. %బూశ్రీంశీ =ఘుం% – నీలి రంగు కళ్లతో పుట్టిన స్టార్ కిడ్స్ వీళ్లు ఇండస్ట్రీలో ఈ అమ్మడి జోరు తగ్గిందని అనుకున్న ప్రతిసారీ ఏదో ఒక మంచి సినిమా పడుతుంది. దాంతో తిరిగి పుంజుకుంటూ ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈమె సందడి కనిపించడం లేదు. అయినా కూడా భవిష్యత్తులో తిరిగి వరుస సినిమాలు చేయడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసిన సమయంలో అనిపిస్తుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆకట్టుకునే అందంతో పాటు చీర కట్టులో భలే క్యూట్‌గా ఉంది అంటూ నెటిజన్స్ నుంచి ప్రశంసలు దక్కించుకుంటూ ఉంది. అందంతో పాటు అభినయం ఈమె సొంతం. చీర కట్టులో చక్కని క్యూట్ అందం ఈమె సొంతం అని నిరూపితం అయింది. %బూశ్రీంశీ =ఘుం – బూవీదీ% 29: జక్కన్నకు ఎంత లాభమంటే.. సాధారణంగా హీరోయిన్స్ మోడ్రన్ డ్రెస్ ల్లో, స్కిన్ షో చేసిన ఫోటో షూట్స్ వైరల్ అవుతాయి. కానీ రాశి ఖన్నా ఇలా సింపుల్ గా చీర కట్టులో కనిపించినా వైరల్ అవుతోంది. స్కిన్ షో చేయకుండానే అందంగా కనిపిస్తూ కవ్విస్తున్న రాశి ఖన్నా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా కనిపిస్తున్న రాశి ఖన్నాను ఎందుకు టాలీవుడ్ స్టార్ హీరోలు పట్టించుకోవడం లేదు అంటూ ఆమె ఫ్యాన్స్ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముందు ముందు అయినా టాలీవుడ్ లో రాశి ఖన్నా వరుస సినిమాలు చేయాలని ఆమె ఫ్యాన్స్ ఆశ పెట్టుకున్నారు. మరి రాశి ఖన్నాకు పూర్వ వైభవం దక్కేనా చూడాలి.



అవ్నీత్ కౌర్ ఈ అద్భుతమైన రూపాన్ని చవిచూసింది



మాళవిక మోహనన్ ఈ డ్రెస్‌లో ఫ్యాషన్ గేమ్‌ను చంపింది

## రెడ్ బికినీలో తేజస్వి.. సెగలు పుట్టిస్తున్న స్టిల్స్



టాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఓ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకున్న తేజస్వి మదివాడ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూనే ఉంది. ఇన్ స్టాల్ గ్రామ్ లో ఆమె సొగసులు.. ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఫ్యాన్స్‌ను మరింత దగ్గర చేసాయి. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట సెన్సేషన్ అవుతున్నాయి.తాజాగా తేజస్వి రెడ్ కలర్ బికినీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. . ఆ డీప్ రెడ్ టోన్ లుక్‌తో తేజస్వి స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. కూల్ సన్‌గ్లాసెస్, క్లీన్ అండ్ క్లాసీ లుక్‌తో స్మార్ట్‌గా పోజులిస్తూ అందరినీ అట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోల్లోని గ్లామర్ దెబ్బకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రైవేట్ పూల్ సైడ్‌లో ఈ ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది.అంతకు ముందు కూడా తన ఫిట్‌నెస్, స్టైలిష్ డ్రెస్సింగ్ సెన్స్‌తో తేజస్వి తరచూ సోషల్ మీడియా ఫాలోవర్లను అలరిస్తుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో తన అందాన్ని హైలైట్ చేస్తూ ఉండటం ఆమెకి కొత్తేమి కాదు. ఈసారి తేజస్వి చేసిన ఫోటో షూట్ గతంలో ఎన్నడూ లేనంత హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ కామెంట్స్ కూడా అదే రేంజ్ లో వచ్చాయి. కెరీర్‌లో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తేజస్వి.. ఇదే విధంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదిస్తోంది. ప్రస్తుతం తేజస్వి కొన్ని చిన్న సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆమె లుక్స్ మాత్రం పెద్ద హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఇక అమ్మడు త్వరలోనే మంచి బ్రేక్ అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే, ఆమె గ్లామర్ రేంజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు. మరి ఈ గ్లామర్ లుక్స్ ద్వారా అమ్మడికి ఇంకా ఏమైనా అవకాశాలు పెరుగుతాయా లేదో చూడాలి.